ప్రతిపక్షం

www.prathipaksham.in

ఆదివారం 22.02.2026 | Published From Hyderabad | సంపుటి: 18 సంచిక: 333 పేజీలు:10 | ₹5

@prathipaksham | prathipaksham tv telugu



ఆస్ట్రేలియా సొంత గడ్డపై గర్జించిన వుమెనిండియా 10

పేదల ఇండ్ల నిర్మాణానికి సహకరించండి

3 లక్షల ఇండ్లను మంజూరు చేయండి

- రెండేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూనే ఉన్నాం
- రాష్ట్ర హౌసింగ్‌శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు వినతి పత్రం అందజేత



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, ఫిబ్రవరి 21: తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కోరారు. రాష్ట్రానికి రావాల్సిన ఇండ్లను మంజూరు చేయాలని కోరుతూ హైదరాబాద్ కు విచ్చేసిన శివరాజ్ సింగ్ చౌహాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. పేదల సంక్షేమాన్ని విస్మరించిన ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాలల్లో కేంద్రం నుండి ఒక ఇల్లు కూడా తీసుకోలేదని మంత్రి పొంగులేటి అన్నారు. కానీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాలకు ఇండ్లు మంజురు చేయాలని గడిచిన రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తి చేస్తూనే ఉన్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత పీఎంఏవైజిలో రాష్ట్రం అధికారికంగా చేరిందని తెలిపారు. రాష్ట్రంలో గత 12 ఏళ్లలో పెరిగిన డిమాండ్ దృష్టిలో పెట్టుకొని ఈ ఏడాది 3 లక్షల ఇళ్లు, వచ్చే ఏడాది మరో 2 లక్షల ఇండ్లను మంజూరు చేయాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికీ విస్తృత సర్వే నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల డేటాబేస్‌ను ఇప్పటికే సిద్ధం చేసిందని తెలిశారు. కేంద్రం మార్గదర్శకాల ప్రకారం ఆవాస్+2024 మొబైల్ యాప్ ద్వారా మరోసారి సర్వే నిర్వహించి మొత్తం 11.57 లక్షల అర్హులైన గ్రామీణ కుటుంబాలను గుర్తించడం జరిగిందని, పేదలకు సొంతింటి కలను నెరవేర్చే లక్ష్య సాధనలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందనే నమ్మకం ఉందని మంత్రి పొంగులేటి ఆశాభావం వ్యక్తం చేశారు.

“

నేను పీసీసీ అధ్యక్షుడిని అయ్యే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉండేది. పార్టీలోనూ కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నాను. నేతలందరినీ కలిసి నా ఆలోచనలు చెప్పి అందరినీ ఒప్పించాను. అందరం కృషి చేయడంతో పార్టీ ఓటింగ్ 2.5 శాతం నుంచి 40 శాతానికి చేరింది. ఇకపై పార్టీ కోసం పనిచేసిన నేతలకే పార్టీలో పదవులు వస్తాయి. పదవుల కోసం పైరవీలు ఇకపై పనిచేయవు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసిన వాళ్లం అవుతాం.

- సీఎం రేవంత్



పని చేసే నేతలకే పదవులు

ఇకపై పైరవీలు పని చేయవు

పార్టీ కోసం కష్టపడ్డ వారికి గుర్తింపు

- పైరవీల కోసం తిరిగితే ప్రజల్లో చులకన అవుతారు
- ప్రజల తరపున పోరాడితే గౌరవం, మర్యాద
- నేను పీసీసీ అధ్యక్షుడిని అయ్యే నాటికి క్లిష్టంగా పార్టీ పరిస్థితి
- పార్టీలోనూ కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నా
- అందరి కృషి వల్లే పార్టీ ఓటింగ్ శాతం 40 శాతానికి చేరింది
- డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, ఫిబ్రవరి 21: ఇకపై పార్టీ కోసం పనిచేసిన నేతలకే పార్టీలో పదవులు వస్తాయని, పదవుల కోసం పైరవీలు ఇకపై పనిచేయవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే సంస్కృతి, స్వేచ్ఛ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసిన వాళ్లం అవుతామని పార్టీ నాయకులను ఉద్దేశించి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా అనంతగిరిలో డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించారు. పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ పైరవీల కోసం తిరిగితే ప్రజల్లో, పార్టీలో చులకన అవుతారని రేవంత్ రెడ్డి సూచించారు. వాటిని వదిలేసి ప్రజల తరపున పోరాడితే గౌరవం, మర్యాద తప్పక పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. సొంత అజెండా వదిలేసి ప్రజా అజెండా, పార్టీ అజెండా కోసం కృషి చేయాలని పార్టీ నేతలకు హితబోధ చేశారు. సమస్యలపై కొట్లాడితే స్వపక్షంతో పాటు విపక్షం కూడా గౌరవిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేయాలనే కుట్ర జరుగుతోందని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మెజార్టీ 2 శాతమే తేడా అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్నెళ్ల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజార్టీ 4 శాతానికి పెరిగిందన్నారు. రెండేళ్ల తర్వాత జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ 12 శాతమని వివరించారు.

ప్రజల్లో నమ్మకం.. కార్యకర్తల కృషి

కార్యకర్తల కృషి, ప్రజల నమ్మకం వల్లే కాంగ్రెస్ ఓటు

...:: మిగతా 2లో



మూడేళ్లలో మావోయిస్టుల వెన్ను విరిచాం

మార్చి 31 లోగా దేశం నుంచి నక్సలిజాన్ని నిర్మూలించనున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. 87వ సీఆర్పీఎఫ్ డే పరేడ్‌లో ఆయన పాల్గొన్నారు. జమ్మూకశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ దళాలు కీలక పాత్ర పోషించినట్లు చెప్పారు.

9



ముగిసిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్


న్యూఢిల్లీ వేదికగా జరిగిన మెగా 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సులో 'న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్' కు ఆమోదం తెలిపారు. భారత్ సహా 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు దీనికి మద్దతు తెలిపాయి.

9

భూభారతిలో అక్రమాలకు చెక్

కోడ్‌ఆడిటింగ్ కు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

కేంద్ర ప్రభుత్వ సంస్థ సిడాక్‌కి బాధ్యతలు: మంత్రి పొంగులేటి



ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, ఫిబ్రవరి 21: భూ భారతి పోర్టల్‌లో జరుగుతున్న అక్రమాలను నిలువరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇటీవల యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాల కేంద్రంగా స్టాంపు డ్యూటీ, చలాన్ల నగదును కొందరు దారి మళ్లించిన ఘటనలు పునరావృతం కాకుండా కోడ్ ఆడిటింగ్ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. కోడ్ ఆడిటింగ్ ఏర్పాటు చేసేందుకు సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)కు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. టీజీఎస్‌ఎస్‌ఆధ్వర్యంలో సిడాక్ కోడ్ ఆడిటింగ్‌ను చేపట్టనున్నారు. భూ భారతి పోర్టల్లో ఇటీవల యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాల కేంద్రంగా స్టాంపు డ్యూటీ, చలాన్ల నగదును కొందరు దారి మళ్లించిన విషయంపై విచారణకు ఏర్పాటు చేసిన హైలెవల్ కమిటీ మరిన్ని లోతైన విషయాలు గుర్తించింది. ధరణి పోర్టల్ ఏర్పాటు నాటి నుంచి కొన్ని రక్షణపరమైన లోపాలను రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి కమిటీ తీసుకొచ్చింది. దీంతో పోర్టల్‌ను మరింత పకడ్బందీగా తయారు చేయాలని

...:: మిగతా 2లో



దేశంలో 32 ఫేక్ వర్సిటీలు

- యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ గుర్తించిన యూజీసీ
- విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని యూజీసీ హెచ్చరిక
- దేశ రాజధాని ఢిల్లీలోనే 12 ఫేక్ విశ్వవిద్యాలయాలు
- ఆంధ్రప్రదేశ్‌లో 2 యూనివర్సిటీలు ఉన్నట్లు వెల్లడి

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, ఫిబ్రవరి 21: దేశంలో అర్హత లేని ఫేక్ యూనివర్సిటీలు 32 ఉన్నట్లు యూజీసీ (యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్) గుర్తించింది. ఆ 32 ఫేక్ యూనివర్సిటీల యూనివర్సిటీల జాబితాను తాజాగా విడుదల చేసింది. దేశ రాజధాని ఢిల్లీలోనే 12 ఫేక్ విశ్వవిద్యాలయాలు ఉన్నట్లు వెల్లడించింది. మరోవైపు.. ఆంధ్రప్రదేశ్‌లో 2 యూనివర్సిటీలు ఉన్నట్లు తెలిపింది. ఈ యూనివర్సిటీల్లో చదివిన విద్యార్థులకు ఇచ్చిన

...:: మిగతా 2లో



కేరళలో 'ఎస్ఐఆర్' తుది జాబితా

కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల కేరళలో చేపట్టిన 'సర్' తుది జాబితా విడుదలైంది. ఓటర్ల జాబితా పరిశీలన, సవరణ అనంతరం కేరళ ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ శనివారం తుది జాబితాను విడుదల చేశారు.

9

లొంగుబాటలో 'దేవ్‌జీ'

కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి కూడా!

- 25 మంది కీలక మావోయిస్టుల లొంగుబాటుకు సన్నాహాలు!
- లొంగుబాటు ప్రక్రియపై తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు?
- కర్రెగుట్టలో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ 2

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో



హైదరాబాద్, ఫిబ్రవరి 21: మావోయిస్టుల కేంద్ర స్థానమైన కర్రెగుట్టల్లో భద్రతా బలగాల మోహరింపుతో మావోయిస్టు పార్టీ సుప్రీం కమాండర్ తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ లొంగుబాటుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఆయన టార్గెట్‌గా కేంద్ర బలగాలు కర్రెగుట్టల్లో భారీ కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. అడవిని జల్లెడ పడుతూ ముందుకు సాగుతున్నాయి. దీంతో సురక్షిత లొంగుబాటు కోసం ఆయన తెలంగాణను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి కూడా దేవ్‌జీ బాటలోనే సరెండర్ కావాలని చూస్తున్నట్లు సమాచారం. మరోవైపు కర్రెగుట్టలో ఆపరేషన్ కగార్ 2 కొనసాగుతోంది. అడవిని భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. నిన్న 10 నుంచి 15 మంది మావోయిస్టులు పోలీసుల ముందు లొంగిపోయినట్లు తెలుస్తోంది. కూబింగ్ చేస్తుండగా ఐఈడీ

...:: మిగతా 2లో



హీలింగ్ క్యాపిటల్‌గా

హైదరాబాద్

- డేటా సైన్స్, డిజిటల్ ఆవిష్కరణలతో 'హెల్త్ కేర్' అనుసంధానం
- సైన్స్, డేటా, హ్యూమానిటీ కలిసి పనిచేస్తేనే సమాజానికి మేలు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

...:: 2లో

కామారెడ్డిలో బీజేపీ X కాంగ్రెస్


- కాలేజీ భూముల కబ్జాపై ఇరు పార్టీల మధ్య ఘర్షణ
- ఎమ్మెల్యే ఇల్లు ముట్టడికి కాంగ్రెస్ నేత మహేందర్ యత్నం
- నేతల మధ్య తోపులాట.. కారు ధ్వంసం
- ఎమ్మెల్యే కాటిపల్లి హౌస్ అరెస్టు

ప్రతిపక్షం ప్రతినిధి, కామారెడ్డి

ఫిబ్రవరి 21: కామారెడ్డిలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, ఆరోరా భూములపై బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి కాంగ్రెస్ నేత, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ విషయంపై శనివారం ఉదయం శిశు మందిర్ వద్దకు చర్చకు రావాలని షబ్బీర్ అలీకి ఎమ్మెల్యే సవాలు విసరగా.. కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు రోడ్లపైకి వచ్చాయి. ఎమ్మెల్యే ఇల్లు ముట్టడికి

...:: మిగతా 2లో





పరువు నష్టం కేసులో రాహుల్ కు బెయిల్

పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కి ఊరట లభించింది. మహారాష్ట్రలోని భివాండీ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఆరోపించారు.

9